పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం



గోరంట్ల: తిప్పరాజుపల్లిలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ



రొళ్ల : జీఎన్ పాళ్యంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

- ఎమ్మెల్యేలు శంకరనారాయణ, తిప్పేస్వామి

గోరంట్ల: పేదల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం పరితపిస్తున్న జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. ఆదివారం ఎమ్మెల్యే శంకరనారాయణ గోరంట్ల మేజర్ పంచాయతీ పరిధిలోని తిప్పరాజుపల్లి గ్రామంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులతో కలసి జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడప గడపకూ వెళ్లి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. పేదలకు మంచి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు వచ్చే ఎన్నికలల్లో మరోసారి ఆశీర్వదించి గెలిపించాలని విన్నవించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు పాలేజయరాంనాయక్, సర్పంచ్ సరోజబాయి, మార్కెట్ యార్డు ఉపాధ్యక్షుడు నూర్ మహమ్మద్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు బాషా, ఉప సర్పంచ్ రాజారెడ్డి, జిల్లా సహకార బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకరరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, టౌన్ కన్వీనర్ ధనుంజయ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రొళ్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత నాలుగేళ్ల పాలనలో నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపారని ఎమ్మెల్యే తిప్పేస్వామి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని జీఎన్ పాళ్యం, అలుపనపల్లి, రత్నగిరి తదితర గ్రామాల్లో చేపట్టిన 'జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో పార్టీ శ్రేణులతో కలిసి పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం హయంలో ప్రజలకు జరిగిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఇంటి తలుపులకు 'మా నమ్మకం నువ్వే జగనన్న' స్టిక్కర్లను కూడా అతికించారు. ఎమ్మెల్యే తిప్పేస్వామి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి న్యాయం జరిగిందన్నారు. తిరిగి యథావిధిగా సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలంటే మళ్లీ వైఎస్ జగన్ సీఎం కావాలన్నారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతుగా నిలవాలని కోరారు. ప్రజలకు మభ్య పెట్టడానికే ప్రతి పక్ష పార్టీలు కుట్రలు చేస్తున్నాయన్నారు. అయితే ఎన్ని కుట్రలు పన్నినా కూడా ప్రజలు నమ్మే స్థితిలో లేరని గుర్తు చేశారు. అదేవిధంగా ఆర్.గొల్లహట్టి, బాజయ్యపాళ్యం, రొళ్ల-1 సచివాలయం, ఎం.రాయాపురం తదితర గ్రామాల్లో సచివాలయాల కన్వీనర్ల ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ నాగేంద్ర, సింగిల్ విండో చైర్మన్ మోతీరాంనాయక్, ఎంపీటీసీ లింగరాజు, సర్పంచ్ చిన్నరంగప్ప, మార్కెట్ యార్డు డైరెక్టర్ శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ శివలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

మడకశిరరూరల్: మండలంలోని 18 గ్రామ సచివాలయాల పరిధిలోని గ్రామాల్లో ఆదివారం 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమం జరిగింది. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి గత తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన మోసాన్ని ప్రజలకు వివరిస్తూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజల అనుమతితో ఇంటికి స్టిక్కర్లు అంతికించి ఐదు ప్రశ్నలు అడిగి వివరాలను సేకరించారు. ప్రతి ఒక్కరూ జగనన్నకు మద్దతు తెలుపుతున్నారని గృహసారథులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం: మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల పరిధిలోని గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం జోరుగా సాగుతోంది. మండల జేసీఎస్ ఇన్‌చార్జి , ఎంపీపీ ఈరన్న, జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క తదితరులతో పాటు ప్రజా ప్రతినిధులు, సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన లబ్ధిని తెలుసుకున్నారు. అలాగే స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇంటి యాజమాని సూచన మేరకు ఇంటి గోడపై మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అతికించారు.

రొద్దం: మండలంలోని పలు గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ఆదివారం కూడా కొనసాగింది. గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు ప్రతి ఇంటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. అలాగే గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు పాలనలో జరిగిన మోసాలను వివరిస్తూనే.. నేడు వైఎస్ జగన్ పాలనలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. ప్రతి ఇంటా సంక్షేమ పథకాలు అందుతున్న తీరును లబ్ధిదారులనే అడిగి తెలుసుకుంటున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రశేఖర్, మండల కన్వీనర్ బోయ తిమ్మయ్య, సచివాలయాల సమన్వయకర్త ఆర్‌పి రవిశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మడకశిర: మడకశిర నగర పంచాయతీలోని వార్డు సచివాలయాల పరిధిలోని వార్డుల్లో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని ఆదివారం కౌన్సిలర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తూ ఇంటి తలుపులకు స్టిక్కర్లు వేసి కరపత్రాలను అందించారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే అందించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రజలు వివరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, కన్వీనర్లు, గృహసారథులు, నాయకులు పాల్గొన్నారు.

జోరుగా 'జగనన్నే మా భవిష్యత్'

లేపాక్షి: లేపాక్షి మండలంలోని 12 పంచాయతీల్లో వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమం జోరుగా సాగుతోంది. ఆదివారం అన్ని పంచాయతీల్లో ఇంటింటికీ వెళ్లి బుక్లెట్‌లు, స్టిక్కర్లు అందజేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణస్వామి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం అన్ని వర్గాలు ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి ఆదుకుందన్నారు. ఇచ్చిన హామీల్లో 98 శాతం నెరవేర్చారన్నారు. జగనన్నను మరోసారి ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, వైఎస్ ఎంపీపీలు అంజనరెడ్డి, నీలావతి, సర్పంచులు ఆదినారాయణ, అశ్వత్థనారాయణ, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.



లేపాక్షి: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు

క్లుప్తంగా

మండుతున్న ఎండలు



చెట్టు కింద సేదతీరుతున్న మేకలు

మడకశిరరూరల్: ఎండలు దంచి కొడుతున్నాయి. ఉదయం 10 గంటల తర్వాత ఎండవేడిమికి ప్రజలు రోడ్లపైకి రాలేని పరిస్థితి నెలకొంది. అత్యవసరం ఉంటే తప్ప బయటకు వచ్చేందుకు ఎవరూ ఆసక్తి చూపడంలేదు. మరోవైపు పశువులు, గొర్రెలు, మేకలు కూడా ఎండకు తట్టుకోలేక చెట్ల కిందే సేదతీరుతున్నాయి.

రాష్ట్ర అసోసియేషన్‌లో చోటు

హిందూపురం టౌన్: ఏపీ రాష్ట్ర హియరింగ్ హ్యాండీక్యాప్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా పట్టణానికి చెందిన పీహెచ్ శ్రీరాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు అసోసియేషన్ ఎన్నికల అధికారి రంజిత్ కుమార్, ఏపీఎన్‌జీఓ సంఘం సహాయ ఎన్నికల అధికారి సూర్యనారాయణ, ఎన్నికల పరిశీలకులు రంగారావు ఉత్తర్వులు జారీ చేసినట్లు పీహెచ్ శ్రీరాములు తెలిపారు. బధిరుల సమస్యల పరిష్కారానికి, అసోసియేషన్ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని శ్రీరాములు తెలిపారు.

పొంచి ఉన్న ప్రమాదం



కోగిర సచివాలయానికి వెళ్లే దారిలో వేలాడుతున్న విద్యుత్ వైర్లు

రొద్దం: మండల పరిధిలోని కోగిర గ్రామంలో సచివాలయాలని వెళ్లే ప్రధాన రహదారిలో విద్యుత్ తీగలు చేతికందే ఎత్తులో వేలాడుతూ ప్రమాదంగా మారాయి. ఎల్‌టీ విద్యుత్ వైర్లు చేతికందే ఎత్తులో ఉన్నాయని, ఎప్పుడైనా ప్రమాదం జరగవచ్చని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు ట్రాన్స్‌కో అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందన్నారు. ఇప్పటికైనా ట్రాన్స్‌కో అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

మట్కా బీటర్ల అరెస్టు

హిందూపురం: పట్టణంలోని బోయ పేట వద్ద మట్కా నిర్వహిస్తున్న ఇద్దరు మట్కాబీటర్లను అరెస్టు చేసినట్లు టూటౌన్ పోలీసులు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.23,500 నగదుతో పాటు మట్కా చీటీలను స్వాధీనం చేసుకున్నామన్నారు. బోయపేట వద్ద షేక్‌యాసిన్, సికిందర్ మట్కారాస్తున్నట్లు సమాచారంతో దాడి చేసి పట్టుకున్నట్లు పేర్కొన్నారు.

జూదరుల అరెస్టు

హిందూపురం: పట్టణం టూటౌన్ పోలీసుస్టేషన్ పరిధిలోని మోడల్‌కాలనీ వద్ద పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకున్నట్లు టుటౌన్ పోలీసులు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.4,940 నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆర్యవైశ్యసంఘం డైరెక్టర్‌గా సుబ్రమణ్యం



వాసవీమాత ఆశీర్వాదం తీసుకుంటున్న టీజీ సుబ్రమణ్యం

హిందూపురం: పట్టణ ఆర్యవైశ్య సంఘం డైరెక్టర్‌గా సుబ్రమణ్యంను నియమించినట్లు జేపీకే రాము, కార్యదర్శి శ్రీకాంత్ తెలిపారు. వాసవీ క్లబ్ సభ్యులు సేవలు అందించడంతో పాటు ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుండటంతోనే సుబ్రమణ్యంను డైరెక్టర్‌గా నియమించినట్లు చెప్పారు.



కణేకల్లుకు వెళ్లి పింఛన్ అందజేత



విద్యార్థికి పింఛన్ అందిస్తున్న వలంటీర్

అమరాపురం: మండలంలోని ఉదుగూరు గ్రామానికి చెందిన హెచ్.మనోజ్‌కుమార్ రాయదుర్గం తాలుకా కణేకల్లులోని డాక్టర్ బీఆర్ గురుకుల పాఠశాలలో చదువుతున్నాడు. ప్రస్తుతం మనోజ్ పదోతరగతి పరీక్షలు రాస్తుండటంతో వలన గ్రామానికి వచ్చి పింఛన్ తీసుకోలేదు. దీంతో వలంటీర్లు శంకర్, మల్లేష్ తమ సొంత ఖర్చుతో కణేకల్లుకు వెళ్లి మనోజ్‌కుమార్‌కు పింఛన్ అందజేశారు.

నిబంధనలు పాటించాలి



ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ వెంకటరమణ

పెనుకొండ రూరల్: పెనుకొండ 44వ జాతీయ రహదారిపై ఆదివారం ఎస్ఐ వెంకటరమణ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగానే నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతున్న 30 మంది ద్విచక్ర వాహనదారులకు ఒక్కొక్కరికీ రూ.వెయ్యి చొప్పున జరిమానా విధించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వాహనదారులకు ఎస్ఐ సూచించారు.

పేదల దైవం ఫాదర్ ఫెర్రర్



మడకశిర: స్పందించు-సాయం అందించు హుండీలను అందజేస్తున్న ఆర్డీటీ చైర్మన్ తిప్పేస్వామి

మడకశిరరూరల్: పేదల దైవం ఆర్డీటీ వ్యవస్థాపకులు దివంగత ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అని ఆర్డీటీ చైర్మన్ తిప్పేస్వామి కొనియాడారు. ఫాదర్ ఫెర్రర్ జయంతిని ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఆర్ అనంతపురంలో ఆర్డీటీ చైర్మన్ తిప్పేస్వామి, ఆర్డీ మల్లికార్జున, ఏటీఎల్ నారాయణస్వామి సిబ్బందితో కలిసి ఫెర్రర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఏఆర్ రొప్పంలో స్పందించు సాయం అందించు హుండీలను అందజేశారు.

అమరాపురం: స్థానిక పాత ఎస్సీకాలనీలో ఉన్న ఆర్డీటీ కమ్యూనిటీ హాల్‌లో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి సీఓ చంద్ర, సీనియర్ వైఎస్సార్‌సీపీ నాయకుడు జేకే.మూర్తి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే దివ్యాంగులు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫాదర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు.

లేపాక్షి: మండల కేంద్రంలోని జేపీసీ భవనంలో ఆదివారం ఆర్డీటీ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. జేపీసీ నాయకులు అంజినరెడ్డి, రామాంజినేయులు, వేణు, వీరన్న, కృష్ణ, హనుమంతు, నిస్సార్, డిష్ మంజు, శ్యాంసుందరరెడ్డి తదితరులు ఫాదర్ సేవలను కొనియాడారు.

కొల్హాపురి మహాలక్ష్మి సేవలో ఎమ్మెల్యే



మహాలక్ష్మిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

రొళ్ల: రత్నగిరిలో వెలసిన కొల్హాపురి మహాలక్ష్మీదేవి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఆదివారం మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం దేవదాయశాఖ, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు.

సచివాలయ కన్వీనర్‌గా నరసింహారెడ్డి

గోరంట్ల: సచివాలయ కన్వీనర్ల మండల అధ్యక్షుడిగా గోరంట్ల పట్టణానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు సమర (నరసింహారెడ్డి) ని ఎమ్మెల్యే శంకరనారాయణ నియమించారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో మండలంలోని పార్టీ ముఖ్య నాయకులతో చర్చించి , సమరను సచివాలయ కన్వీనర్ల మండల అధ్యక్షుడిగా ప్రకటించారు. తన నమ్మకంతో సచివాలయ కన్వీనర్ల మండల అధ్యక్షుడిగా ఎంపిక చేసినందుకు ఎమ్మెల్యే శంకరనారాయణకు సమర కృతజ్ఞతలు తెలియజేశారు.

సిద్ధేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

అమరాపురం: మండలంలోని హేమావతి గ్రామంలో వెలసిన సిద్ధేశ్వరస్వామికి భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అర్చకులు స్వామి వారికి సుప్రభాతసేవ, రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం, తదితర పూజలు చేశారు. అనంతరం భక్తులు తెచ్చిన వివిధ పూలతో స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి మహా మంగళ హారతి ఇచ్చారు. వచ్చిన భక్తులకు అర్చకులు ప్రసాద వినియోగం చేశారు. మడకశిర నియోజకవర్గం నుంచే కాకుండా సమీప కర్ణాటక ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

చర్చి నిర్మాణానికి భూమి పూజ

గోరంట్ల: గోరంట్ల పంచాయతీ పరిధిలోని ఎమకలగుట్టపల్లి సమీపంలోని జగనన్న కాలనీలోని ప్రభుత్వం కేటాయించిన స్థలంలో చర్చి నిర్మాణానికి ఎమ్మెల్యే శంకరనారాయణ ఆదివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో క్రైస్తవులకు ఎమ్మెల్యే శంకరనారాయణ ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగానే చర్చి నిర్మాణానికి ఎమ్మెల్యే లక్ష రూపాయలు విరాళంగా ప్రకటించారు. ఈ సందర్భంగా పాస్టర్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో క్రైస్తవులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు పాలేజయరాంనాయక్, సర్పంచ్ సరోజాబాయి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, టౌన్ కన్వీనర్ ధనుంజయరెడ్డి, జిల్లా సహకార బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకరరెడ్డి, గోరంట్ల మార్కెట్ ఉపాధ్యక్షుడు నూర్‌మహమ్మద్ , జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు బాషా, ఉప సర్పంచ్ రాజారెడ్డి, నాయకులు సుబ్బరెడ్డి, నాగేనాయక్, నరసింహమూర్తి, కురబ సత్యనారాయణ, సమర, నాగభూషణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



చర్చి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

భద్ర మేల్దండె యోజన తెచ్చింది బీజేపీనే

పావగడ: పావగడకు భద్ర మేల్దండె యోజన తెచ్చిన ఘనత బీజేపీ ప్రభుత్వానిదేనని మాజీ ఎంపీ జనార్దనస్వామి అన్నారు. స్థానిక బీజేపీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2009లో తాను ఎంపీగా ఉన్నప్పుడు వెనుక బడిన పావగడలోని చెరువులను నింపి వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడానికి భద్ర మేల్దండె యోజనలో పావగడ పేరు చేర్పించామన్నారు. పావగడలో కొన్నేళ్లుగా కాంగ్రెస్, జేడీఎస్‌లు పాలిస్తున్నా ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఓట్లు ఓసి ఒక్కసారి అవకాశం ఇస్తే పావగడను అభివృద్ధి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు. రవిశంకర్‌నాయక్, శివలింగప్ప, శేఖర్‌బాబు, మధుపాళేగార్, నవీన్, శివ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంకష్టహర చతుర్థి



అలంకరణలో మహాగణపతి

హిందూపురం: సంకష్ట హరచతుర్థిని పురస్కరించుకుని ఆదివారం పట్టణంలోని బెంగళూరురోడ్డు, శ్రీనివాసనగర్‌లోని వినాయక ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామునుంచే గణనాథులను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు తరలి వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

వేడుకగా గిరి ప్రదర్శన



పూలరథంలో దర్శనమిస్తున్న రంగనాథస్వామి

హిందూపురం: పట్టణంలోని గుడ్డం రంగనాథ స్వామి ఆలయ గిరిప్రదర్శన ఆదివారం ఘనంగా జరిగింది. ఆదివారం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం శ్రీదేవి,భూదేవి సమేత రంగనాథస్వామి ఉత్సవ మూర్తులను పూలరథంలో కొలువుదీర్చి గిరి ప్రదర్శన నిర్వహించారు.

ముత్యాలమ్మకు జ్యోతుల ఉత్సవం

రొద్దం: మండల పరిధిలోని కలిపి గ్రామంలో వెలసిన ముత్యాలమ్మదేవికి ఆదివారం జ్యోతుల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాలకు చెందిన మహిళలు జ్యోతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.



అలంకరణలో కలిపి ముత్యాలమ్మ

మరణాన్ని జయించిన దేవుడు ఏసుక్రీస్తు



పెనుకొండ: బైబిల్‌మిషన్ చర్చిలో ప్రసంగిస్తున్న పాస్టర్ సుధాకర్



మడకశిర: సీఎస్ఐ చర్చిలో దైవసందేశాన్ని వినిపిస్తున్న పాస్టర్ దాస్





హిందూపురం: సీఅండ్‌జీ చర్చిలో పాటలు పాడుతున్న దృశ్యం, ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవులు



పెనుకొండ: ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవులు

హిందూపురం: పెనుకొండ, మడకశిర, హిందూపురం నియోజకవర్గాల్లోని అన్ని చర్చిల్లో ఆదివారం ఈస్టర్ వేడుకను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. హిందూపురం పట్టణంలోని సీఅండ్‌జీ, సీఅండ్‌ఎజీ మిషన్ కాంపౌడ్ చర్చి, జెరుసలేం చర్చి తదితర చర్చీల్లో ఈస్టర్‌ను అత్యంత వైభవంగా నిర్వహించారు. పాపుల కోసం చనిపోయి తిరిగి మూడో రోజు లేచిన ఏకైక దేవుడు ప్రభువేనని పాస్టర్లు కీర్తించారు. ప్రతి ఒక్కరూ సన్మార్గంలో పయనించాలని, ఇతరులపై ఈర్ష్యాద్వేషాలు విడనాడలన్నారు. ఎల్లప్పుడు ప్రభువు మార్గంలో నడుచుకోవాలన్నారు.

పెనుకొండ: పట్టణంలో ఆదివారం ఈస్టర్ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక సీఅండ్‌ఐజీ మిషన్ చర్చి, బైబిల్ చర్చి తదితర చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఏసు పునరుత్థానంపై క్రైస్తవ మత పెద్దలు పాస్టర్ ఫ్రాంక్లిన్, సుధాకర్, గోపాల రెడ్డి తదితరులు వివరించారు.

మడకశిరరూరల్: స్థానిక సీఅండ్‌ఐజీఎం చర్చిలో ఆదివారం ఈస్టర్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. పాస్టర్లు ఈస్టర్ ప్రత్యేకతను క్రైస్తవులకు వివరించారు. అనంతరం ఒకరికొకరు ఈస్టర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో పాస్టర్ దాస్, కమిటీ సభ్యులు, క్రైస్తవ సోదరులు, మత పెద్దలు పాల్గొన్నారు.

సోమందేపల్లి: మండలంలోని అన్ని చర్చిల్లో ఆదివారం ఈస్టర్ పండుగను క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. జూలకుంట, ఈదుళ బలాపురం, మండ్లి, సోమందేపల్లిలోని చర్చిలో పాస్టర్‌లు ఈస్టర్ పండుగ విశిష్టతను వివరించారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

కనగానపల్లి: దాదులూరు వద్ద ఆదివారం జాతీయ రహదారిపై వెళ్తున్న ఐచర్ వాహనం అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టి ఇళ్ల వైపు దూసుకెళ్లింది. ఇళ్ల ముందు జనం లేకపోవటంతో ప్రాణాపాయం తప్పింది.